ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Telegrams "BHOOMI"
Phones: Editorial—72329
Office Three Lines—72126
Regd. No. H/SD-6 ఉదయం •

Largest Circulated Telugu Daily Published From The Capital

# ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

| | | |
|---|---|---|
| క్యాజువల్ 249 సెం. మీ. వరకు సెం. మీ. | 1రో | 4.40 |
| కంట్రాక్టు 250 సెం. మీ. 12 నెలలకు | | 3.30 |
| కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు | | 5.50 |
| కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ. | | 4.40 |
| ప్యానల్స్, క్యాజువల్ | | 33.00 |
| కంట్రాక్టు 129 ప్యానల్స్ 12 నెలలకు | | 27.50 |

(సర్‌చార్జి 20% అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్

ఆంధ్రభూమి చందా రేట్లు

| | స్థానిక ఏజంటు ద్వారా | పోస్టు ద్వారా | విదేశాలు ద్వారా |
|---|---|---|---|
| ఒక నెలకు | 6–40 | 8–00 | 8–60 |
| మూడు నెలలకు | 16–20 | 18–00 | 19–30 |
| అర్ధ సంవత్సరానికి | 32–40 | 36–00 | 39–60 |
| సంవత్సరానికి | 64–80 | 72–00 | 79–20 |

వివరాలకు:— సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి"
36, సరోజినీదేవిరోడ్, సికిందరాబాద్–3 (ఆం.ప్ర)

నంపుటి : 15 సంచిక 29 • సికిందరాబాద్ 30—10—1974 బుధవారం • 4 పేజీలు : 18 పైసలు

# ఉభయ దేశాల సంబంధాల్లో నూతన శకానికి నాంది

## కిసింజర్ చర్చలు ఫలించినట్టు భారత-అమెరికా సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ అక్టోబరు 29 (పి టి ఐ)

ఉభయదేశాలమధ్య సంబంధాలు మెరుగుపరచే దృష్టిలో ముఖ్యమైన ఫలితం చేకూరినదనీ, సమానత్వం, పరస్పరగౌరవం పరస్పర అవగాహన ప్రాతిపదికపై పరస్పర సహకారంలో నవశకానికి నాంది ఏర్పడినట్టు నేటి సాయంత్రం ఇక్కడ వెలువడిన భారత, అమెరికా సంయుక్తాధికార ప్రకటన పేర్కొంటున్నది.

అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ కిసింజర్ భారత ప్రభుత్వ ఛాయతంతో మూడు రోజులపాటు జరిపిన చర్చల సందర్భంగా ఈ ప్రకటన వెలువడింది. ఉపఖండంలో భారత విధానాలపట్ల అమెరికా అవగాహన వ్యక్తపరిచింది. అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించడమే భారత ప్రభుత్వ విధానమనే పునరుద్ఘాటనను అమెరికా అంగీకరించినదని కూడా ఈ ప్రకటన పేర్కొంటున్నది.

సంయుక్త ప్రకటనలో స్పష్టంగా ఉదహరించనవి కిసింజర్ భారత ప్రభుత్వ నిర్వహణలో లోగడ అమెరికాకు అపోహలు ఉండేవనీ, పొరపాటు అభిప్రాయాలు కలిగినదనీ, అందువల్లకలిగిన దూరం మెరుగుదలకు దోహదకరమైన వాతావరణం ఏర్పడలేదనీ చర్చల సందర్భంలో అమెరికా ప్రతినిధులు అంగీకరించారు.

ఆ అంశాలను ఇప్పుడు సంయుక్త ప్రకటనలో ఉదహరించకుండానే ఉభయదేశాల సంబంధాల మెరుగుదల కృషిలో అభివృద్ధి సాధించడంవల్ల ఉభయదేశాలు సంతృప్తి చెందినట్టు ఈ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాస్వామిక సంప్రదాయాలు, గత సంబంధాల ప్రాతిపదికగా ఉభయదేశాల మధ్య సంబంధాలను మరింత పటిష్టతరం చేసుకొనే అవకాశాలు అపారంగా ఉన్నట్టు అంగీకరించారు.

ఈ పాఠంలో శాంతిసాధనకు ఇండియా అరికిపిన కృషి గురించి అమెరికా అర్థం చేసుకున్నదనీ, ఇటీవల జరిగిన విధానాలు సరియైనవేనని అమెరికా అంగీకరించింది.

"ప్రపంచం తొక్కుతూ లేదా ఈ ప్రాంతంలో ప్రత్యేక కొత్తదనాల పొరపాటు అదే సాంతం అవకాశం లేకుండా" సహనత్వ ప్రాతిపదికపై ఈ ప్రాంతం రాజ్యాలమధ్య శాంతి సామరస్యాలు పాదుకోవడం ఈ ప్రాంత దేశాల ప్రయోజనాల దృష్ట్యావే అవసరమనే భారత అభిప్రాయం అమెరికా ప్రాయంతో డాక్టరు కిసింజరు ఏకీభవించారు.

దక్షిణాసియాలో శాంతిసాధనకు "భారత పరాని తీసుకున్న చొరవ"ను తమ సంయుక్త ప్రకటనలో స్పష్టంగా ఉదహరించారు. ఆ చొరవ వల్ల, ఇతర దేశాలు కూడా అరిపిన కృషివల్ల అమెరికా సంతోషం కూడా దీనిలో పేర్కొన్నారు. సిమా ఒప్పందం అమలు కృషికి అమెరికా మద్దతు లభించగలదని ఈ సందర్భంలో పేర్కొన్నారు.

పాకిస్తాన్‌కు ఒక పరిమిత సాయంలో అమెరికా ఆయుధాలు సరఫరా రద్దుతో భారత అమెరికా సంబంధాలు మెరుగుదల కృషికి కూడా, ఉపఖండ దేశాల మధ్య సంబంధాల మెరుగుదల కృషికి కూడా భంగం కలగగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

"అణుశక్తి సాధన" పాటుచ పరీక్షకు సంబంధించిన పాక్షిక విజయాలవల్ల పక్షపాతి. అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకే ఉపయోగిస్తామని భారత ప్రభుత్వం పదేపదే చెబుతూ అమెరికాకు ఇచ్చిన హామీని కిసింజరు తెలిపారు.

అణుశక్తి పరిపాలనా సంస్థలు దేశాలు నిర్మాణాత్మక కార్యక్రమాలకు వినియోగించడం అవసరమనే అంశాన్ని ఉభయదేశాలు గుర్తించినట్టు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రపంచ అభివృద్ధికి సహకరించడానికి ఇండియా దూరదృష్టితో అన్ని దేశాల ప్రభుత్వాలు పరస్పర సహకారంతో కృషి జరపడం అవసరమని భారత అమెరికాలు అంగీకరించినట్టు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రపంచ ఆహార సమస్య ప్రస్తావిస్తూ "ఈ అంశం చాలా ముఖ్యమైనదనీ, ఇప్పటికే ఇది తీవ్రమైనదనీ, ఇప్పటికే ఇది తీవ్రమైనదనీ, ఇప్పటికే ఇది తీవ్ర

## పంచాంగం

బుధవారం-అక్టోబర్ 30

స్వస్తిశ్రీ శాంధ్రమాన ఆనందనామ సంవత్సర ఆశ్వయుజ శుక్ల తదుర్దశి ఉదయం గం. 6.48 నిముల వరకు తదుపరి పూర్ణిమ అశ్వని రాత్రి (తెల్లవారు జామున) గం. 6.05 నిముల వరకు. తదుపరి భరణి వర్జ్యం రాత్రి గం. 1.59 నిముల నుండి గం. 3.37 నిముల వరకు.

ఉదయము కొత్త వ్యాపారములు ప్రారంభమునకూ, ఉద్యోగ యత్నములకూ, గృహప్రతిష్ఠలందు మార్పులకూ, శుభము.

మధ్యాహ్న పాయం సమయములు క్రీడారంగ సంబంధవిషయములకూ, బహిరంగ సభలకూ శుభము.

వ్యాపార రంగము- వెండి బంగారములు పాతులు, షేరు యథాతథముగా నుండును, మూలెలు, మూలె గింజలు, పత్తి, జనపనార ధర హెచ్చును.

# ఆంధ్రభూమి

బుధవారం, అక్టోబర్ 30

## అభాండాలఅంతర్యం

లోకమందలి మంచిచెడ్డలు లోకులెరుగుదురా? అని అలనాడెన్నడో మహాకవి గురజాడ నిట్టూర్చాడు. బీహారు ఉద్యమం అర్థ తాత్పర్యాలేమిటో అదిమొత్తం దేశానికి ఇస్తున్న సందేశమేమిటో, గోప్యంగా ఉంచడానికి పాలకులు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. జాతిని అనహంచిన రుగ్మతలేమిటో బీహారు ఉద్యమం మౌనంగా విశదీకరిస్తున్నది. తక్కిన దేశానికి దానితో సంబంధం లేదని భావించడం సరికాదు. అక్కడి జయప్రకాశ్ ఉద్యమం పూర్తిగా విఫలమయిందని పాలకులు అదేపనిగా ప్రచారం చేస్తున్నారు జయప్రకాశ్‌గారు ఓడిపోతున్నారో లేదో గాని ఒక ఉద్యమ విషయంలోమాత్రం మాత్రమే విజయాన్ని సాధించారు. దేశం సంయుక్త అంతరాత్మను కొరడాతో కొట్టి మేల్కొల్పగలిగారు. ఆయన ప్రారంభించిన ఉద్యమం పాలక వర్గానికే కాక జాతి అంతరాత్మకుకూడా ఒక సవాల్.

పాలకవర్గంలోని మాన్యులందరూ పనిగట్టుకొని దేశ ప్రజలకు కొన్ని విషయాలు నచ్చచెప్పడానికి ప్రయత్నిస్తున్నారు బీహార్ లో జయప్రకాశ్‌కు ప్రజాబలం లేదు; కర్షకులూ, కార్మికులూ ఆయన ఉద్యమానికి దూరంగా ఉన్నారు; మధ్యతరగతిలో అసంతృప్తి చెందిన కొందరు మాత్రమే ఆయనకు మద్దతు ఇస్తున్నారు అదీ ప్రచార ధోరణి. పెద్దల మాటను కాదనడానికి వీలులేదు, ఔను నిజమేనని అంగీకరిస్తే సరిపోతుంది. అలే, ఇంకొక విషయంతో జయప్రకాశ్‌గారు కృతకృత్యులైనారు. ఆయన ఉద్యమాన్నీ, ప్రసంగాలనూ పురస్కరించుకొని దేశంలో సర్వతా జీకరమైన చర్చ కొనసాగుతున్నది. అమాంబాపతుఅన్నిరకాల మేధావులూ విద్యావంతులూ చర్చలోపాల్గొంటున్నారు. మొత్తంమీద ఆయనను వ్యతిరేకిస్తున్నవారే ఎక్కువ దేశంలోని పత్రికలు రెండు వర్గాలుగా చీలిపోయాయి. వాటిలో ఒక చిన్నవర్గంమాత్రమే ఆయనను సమర్థిస్తున్నది మెజారిటీ సంఖ్య మరానాపత్రికలన్నీ జయప్రకాశ్‌మీదదుమ్మెత్తిపోస్తున్నాయి. పత్రికలలో సంపాదక లేఖల రూపంలో విద్యావంతులనేకులు జయ ప్రకాశ్ ఉద్యమం పైన తమ అమూల్య అభిప్రాయాలను సెలవిస్తున్నారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను మంటగలపడానికి జయప్రకాశ్ ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తున్నారు వృద్ధాప్యంలో ఆయన మతి చలించిందని కొందరంటున్నారు.

కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ దేవకాంత్ బారువాగారు ప్రస్తుతం పాట్నాలో కూర్చుని అక్కడి కాంగ్రెస్ పార్టీలో ముఠా తగాదాలను సరిదిద్దడానికి నడుం బిగించారు. బీహార్ కాంగ్రెస్ వాళ్ళందరూ ఐకమత్యంగా నిలబడితే జయప్రకాశ్ ఉద్యమం కుప్పగా కూలిపోతుందని పెద్దలు చెబుతున్నారు. బీహార్‌లో జయప్రకాశ్‌కు బొత్తిగా పలుకుబడి లేదని ఆయన ఉద్యమాన్ని ప్రజలే వ్యతిరేకిస్తున్నారని గవర్నరుగారు వాపోతున్నారు. ఒకవంక ఇలాంటి మాటలు చెబుతూనే మరొకవంక జయప్రకాశ్ సభలను ఎదుర్కొనడానికి కాంగ్రెస్ పర్కింగ్ కమిటి పెద్దలు ఒక్క బీహార్‌లోనే కాక దేశవ్యాప్తంగా భారీ సన్నాహాలు చేస్తున్నారు,

కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టు పార్టీ ఉమ్మడి అధ్వర్యాన ఒక బ్రహ్మాండమైన ప్రతి-ఉద్యమం దేశవ్యాప్తంగా నడిపించ బోతారట. పాట్నాలో జయప్రకాశ్‌కు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరుపుతారట.

మితవాద కమ్యూనిస్టులూ, కాంగ్రెస్‌వారూ కలిసి జయప్రకాశ్‌మీద రోజుకొక అభాండం వేస్తున్నారు. జయప్రకాశ్‌గారు గుత్త పెట్టుబడిదారీ వర్గాల ప్రతినిధి. ఆయన జనసంఘంతో పొత్తు గలిపిన అభ్యుదయవ్యతిరేకి. అమెరికా గూఢచారి సంస్థతో జయప్రకాశ్‌కు రహస్య సంబంధాలున్నాయి. మనదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎసరు పెట్టడానికి అమెరికన్ సి.ఐ.ఎ. వాళ్ళు జయప్రకాశ్‌ను కీలుబొమ్మగా వినియోగించుకొంటున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే జయప్రకాశ్‌గారు మూర్తీభవించిన దుష్టత్వం. ప్రజా సహకారం ఆయనకు బొత్తిగా లేదు. ఇప్పటికే ఆయనను వ్యతిరేకించడానికి మితవాద కమ్యూనిస్టులు ఆకాశమంత ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు. నవంబర్ 11వ తారీఖున మితవాద కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో పాట్నాలో రెండు లక్షలమంది ప్రజలు ప్రదర్శనలు జరిపి రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తారట. జయప్రకాశ్ ఉద్యమం నిజంగా నీళ్లు కారిపోతే కాంగ్రెస్‌వారూ, మితవాద కమ్యూనిస్టులూ ఇంత రభస చేయడం దేనికి? ప్రజాస్వామ్యాన్ని కూలద్రోయడానికి జయప్రకాశ్ ప్రత్నిస్తుంటే మితవాద కమ్యూనిస్టులు ముందుకు వచ్చి ప్రజాస్వామ్యాన్ని రక్షించబోతున్నారు, దీన్నే కాలమహిమ అంటారు. సుమారు 75 వేల ప్రత్యేక పోలీస్ బలగంతోను మిలిటరీతోను ఆర్డినెన్స్‌లతోను గవర్నరుగారు బీహార్‌లో ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తున్నారు.

కాంగ్రెస్ పెద్దలకూ, మితవాద కమ్యూనిస్టులకూ జయప్రకాశ్‌మీద ఇంత ఆగ్రహం దేనికి? కీలకం అక్కడే ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వంలోని కాలుష్యానికీ, అన్యాయానికీ శ్రీ జయప్రకాశ్ దర్పణం పడుతున్నారు ఇన్నాళ్ళకు దేశంలో కనీసం తీవ్రమైన భావ సంచలనం కలిగించగలిగారు. అందరినీ వెన్నుతట్టి ఆలోచింపచేస్తున్నారు కాంగ్రెస్‌పార్టీ అసలు స్వరూపాన్ని బయట పెడుతున్నారు. నిజమైన ప్రజాస్వామిక విలువలంటే ఏమిటి? అంతూదరీ లేని అవినీతినీ పదవీ తృష్ణనూ, నిరంకుశత్వాన్నీ ఎదుర్కోవడం ఎలాగ? ఇవన్నీ నిశితంగా ఆలోచించి రాజకీయ రంగంలోని కాలుష్యాలను ప్రక్షాళన చేయవలసిన సమయం వచ్చిందని జయప్రకాశ్‌గారు ఎలుగెత్తి చాటుతున్నారు. అందుకే పాలకులకు ఆయన మీద అంత ఆగ్రహం లోగడ గుజరాత్, ఉత్తరప్రదేశ్ ఒరిస్సా శాసనసభలను రద్దుచేయడానికి ఢిల్లీ పాలకులకు ప్రజాస్వామ్య సిద్ధాంతాలు అడ్డురాలేదు. ఒక్క బీహార్ విషయంలోనే ధర్మపన్నాలు ఏకరువు పెడుతున్నారు. జయప్రకాశ్‌ను ఓడించడం ఒక్కటే ప్రధానంగా పెట్టుకున్న పాలకులు ప్రజాస్వామ్య సూత్రాలను ఆచరణలో ఎంతవరకు మన్నిస్తున్నారో నిష్పాక్షికులు విదానంగా ఆలోచించాలి.

## 'పూర్ణ స్వరాజ్యంకోసం స్వాతంత్ర్యయోధుల కలలు ఫలించలేదు'

వరంగల్ సభలో కాళోజీ వివరణ

వరంగల్, అక్టోబర్ 29 (పి.టి.ఐ)

రాజకీయ స్వాతంత్ర్యంతో సాంఘిక న్యాయం చేకూరి, ఆర్థిక అసమానతలు తొలగి పోతాయన్న ఉద్దేశ్యంతో ఎన్నో త్యాగాలు, బలిదానాలు చేసిన స్వాతంత్ర్య యోధుల ఆశలు నిరాశలయ్యాయని ప్రముఖ కవి, స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ కాళోజి నారాయణరావు అన్నారు.

వస్త్రపురి సందర్భంగా స్థానిక రోటరీ క్లబ్‌లో గతరాత్రి తనకు అరిగిన పతకానికి కృతజ్ఞతలు చెబుతూ ఆయన పై విధంగా అన్నారు

ప్రజల ఆకాంక్షలు వెర వేరలేదు సరికదా, వారిచేత ఎన్ని కైన 'పతి నిధులు సైతం వారికి సేవజేసే బదులు, తామే పాలకులుగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు ఈ పరిస్థితి ఇలాగే కొనసాగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఆయన హెచ్చరించారు

ప్రతి పౌరుడు కూడా తన విధులను, ధర్మాలను గుర్తించాలని శ్రీ కాళోజి సూచించారు.

## అభిరామి కాటన్ మిల్లు కార్మిక వివాదం పరిష్కారం

సూరూరుపేట, అక్టోబర్ 29

అభిరామి కాటన్‌మిల్స్ యజమానులకు కార్మికులకు మధ్య ఒప్పందం కుదిరినది. మిల్లు తిరిగి మామూలుగా పని చేస్తున్నది

సిబ్బంది వేతనాలు పెంచడానికి బోనస్ విషయంలోను ఒప్పందం కుదిరినది ఏ. ఐ. టి. యు. సి. అధ్వర్యంలో ఉన్న కార్మిక సంఘంకుండి అధిక సంఖ్యాకులు మూకుమ్మడిగా కాంగ్రెస్ అధ్వర్యంలోని జేకపల్ వర్కర్స్ యూనియన్‌కు అనుబంధమైన సంఘంలో చేరారు సిబ్బంది సందరినీ తిరిగి పనిలోకి తీసుకోవడానికి కూడా యజమానులు అంగీకరించారు.

ఈ సందర్భంగా ఆయుధపూజ నాడు కార్మికులు కాంగ్రెస్ జండాలతో పెద్ద ఊరేగింపుజరిపారు జేకపల్‌కు కార్మికులు జరికాలున జహకరించారు.

## ఫోర్డ్, ఇందిర శిఖరాగ్ర చర్చల అవకాశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 29 (పిటిఐ)

అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ ఇక్కడ శ్రీమతి గాంధీతోనూ, వై.వి. చవాన్‌తోనూ జరిపిన చర్చలు. ప్రధాని శ్రీమతిగాంధీ, ప్రెసిడెంట్ ఫోర్డ్‌లమధ్య శిఖరాగ్ర చర్చలకు దారితీయవచ్చు.

కిసింజర్ ఇక్కడ జరిపిన చర్చల అనంతరం అమెరికా, భారత ప్రభుత్వాల ప్రతినిధులు ఇచ్చిన సమాధానాలమీద పత్రికా విలేకరులకు ఈ అభిప్రాయం కలిగింది.

శిఖరాగ్ర సమావేశం అవకాశాలను గురించిన ప్రశ్నలకు భారత ప్రభుత్వప్రతినిధి సమాధానమిచ్చారు.

"నేను ముందుగానే ఏదీ ప్రకటించకూడదు ప్రకటనవల్వేదాకా వేచిఉండండి."

ప్రశ్న: ఫోర్డ్‌ని ఇదివరకే ఆహ్వానించారు గదా? ఈ సమావేశం ఢిల్లీలోనే జరుగుతుందా?

జవాబు: అనే అర్థాము. ఇది త్వరలోనే ప్రకటించ బడుతుంది.

## భారతదేశం అగ్ర రాజ్యమని కిసింజర్ వర్ణన

న్యూఢిల్లీ, అక్టోబర్ 29 (పి.టి.ఐ)

ప్రపంచంలోని అగ్రదేశాలలో ఇండియా ఒకటిగా అమెరికా పరిగణిస్తుందని అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ హెన్రీకిసింజర్ నిన్నరాత్రి ఇక్కడ అన్నారు.

భారతదేశం శక్తివంతమైనదిగాఉండి ప్రపంచశాంతికి దోహదం చేస్తుందని తాను భావిస్తున్నట్టు ఆయన చెప్పారు

వ్యాపారస్తులు ఏర్పాటుచేసిన ఒక సభలో మాట్లాడుతూ పై విధంగా అన్నారు

ఇండియాను అగ్రరాజ్యంగా గుర్తించి అమెరికా తన విధానాలను అనుసరిస్తున్నదని కిసింజర్ అన్నారు

ఇండియా దృఢమైన దేశంగాఉండే ఉపఖండంలో కూడా శాంతిఉంటుందని ఆయన అన్నారు.

# న్యాయవిరుద్ధమైన సమ్మె నేరానికి పైలెట్లపై కేసులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 29 (పి.టి.ఐ)

పారిశ్రామిక వివాదాల చట్టంరీత్యా "న్యాయ విరుద్ధమైన సమ్మెలో" పాల్గొంటున్నారన్న ఆరోపణపై ఎయిర్ ఇండియా సంస్థకు చెందిన 14 మంది పైలట్లపై సమ్మెకు కేసులు దాఖలు చేసింది.

12 మందిపై నిన్నటి దర్యాప్తు పూర్తయింది మిగిలిన వారిపై నేడు దర్యాప్తు జరుగుతున్నారు.

మరి కొందరు పైలట్లపై కూడా కేసులు దాఖలు చేయగలమని యాజమాన్యానికి చెందిన అధికారులు తెలిపారు.

పారిశ్రామిక వివాదాల చట్టంలోని 26, 22, 24 సెక్షన్లు క్రింద దాఖలైన ఈ కేసులలో నిందితులకు నెలోజులు లేదు శిక్షతో జుర్మానా విధించవచ్చు.

### రాజీ ప్రసక్తిలేదని తాతా ప్రకటన

పిల్బంది విడుదల నిర్ణయంలో "సివిల్ సిస్టమ్"కు అంగీకరిస్తున్నట్లుగా పైలట్లు లిఖిత పూర్వకంగా ఒప్పుకోలు లేఖపనిచేయాలని తాతా సంస్థ ప్రసక్తిలేదని తాతా విధమైన రాజీకి అంగీకరించరాదనాలని ఎయిర్ ఇండియా చైర్మన్ శ్రీ జె. ఆర్. డి. తాతా స్పష్టం చేశారు

## అభిరామి కాటన్ మిల్లు కార్మిక వివాదం పరిష్కారం

సూరూరుపేట, అక్టోబర్ 29

అభిరామి కాటన్‌మిల్స్ యజమానులకు కార్మికులకు మధ్య ఒప్పందం కుదిరినది. మిల్లు తిరిగి మామూలుగా పని చేస్తున్నది

సిబ్బంది వేతనాలు పెంచడానికి బోనస్ విషయంలోను ఒప్పందం కుదిరినది ఏ. ఐ. టి. యు. సి. అధ్వర్యంలో ఉన్న కార్మిక సంఘంకుండి అధిక సంఖ్యాకులు మూకుమ్మడిగా కాంగ్రెస్ అధ్వర్యంలోని జేకపల్ వర్కర్స్ యూనియన్‌కు అనుబంధమైన సంఘంలో చేరారు సిబ్బంది సందరినీ తిరిగి పనిలోకి తీసుకోవడానికి కూడా యజమానులు అంగీకరించారు.

ఈ సందర్భంగా ఆయుధపూజ నాడు కార్మికులు కాంగ్రెస్ జండాలతో పెద్ద ఊరేగింపుజరిపారు జేకపల్‌కు కార్మికులు జరికాలున జహకరించారు.

## లూధియానాలో జయప్రకాశ్ నాయకత్వానఊరేగింపు

చాదిఘాలా, అక్టోబర్ 29 (పి.టి.ఐ)

అవినీతి లోప మూయిష్టమైన పాలన, అధిక ధరలకు నిరసనగా సంగాల్‌లో వివిధ ప్రాంతాలనుండి ఇక్కడికి వచ్చిన వేలాది ప్రజలు సర్వోదయ నాయకుడు జయప్రకాశ్ నారాయణ అధ్యక్షతన ఊరేగింపు తీశారు.

మధ్యాహ్నానికి పూర్వం నగర మధ్య భాగమైన బాంక్‌నగర్‌నుండి జయజయధ్వనులతో ఈ ఊరేగింపు మొదలు ఒక జీపు బదు మోటార్ సైకిళ్లు, బుడబుక్కలు నడిచాయి. దీని తర్వాత కనీసం మూడు కిలోలో జయప్రకాశ్ నారాయణ్ సంగాల్‌లోని పతి పక్షాల ఐక్య మండలి నాయకులు ప్రకాశ్ సింగ్‌బాదల్, హేమవతీనందన్ బహుగుణ ఈ ఊరేగింపు వెంట 40 లక్షల మంది సంతకాలుచేసిన మహా విజ్ఞాపన పత్రాన్ని తీసుకొని వెళ్లారు. నగరంలోని ప్రధాన వీధులగుండా తిరిగిన తర్వాత ఈ ఊరేగింపు ర్యాలీగా మారినది. దానిలో జయప్రకాశ్ నారాయణ్ ప్రసంగించారు. ఈ ఊరేగింపునుబట్టి సంగాల్‌లోని కాంగ్రెస్ మంత్రివర్గంపై ప్రజలు విశ్వాసాన్ని కోల్పోయారని స్పష్టమైందని బాదల్ అన్నారు.

## పారిశ్రామిక ముడి పదార్థాల నిర్వహణ

శ్రీ నందగోపాల్ సూచన

హైదరాబాద్, అక్టోబర్ 29

పరిశ్రమలకు అవసరమయ్యే ముడిపదార్థాల వ్యవహారాలను నిర్వహించేవారు రాసున్న సంవత్సరాల దరలను ముందుగానే అంచనా వేయగలగాలనీ, పరిశ్రమ దరలను హెచ్చుమైన ముడిపదార్థం లభించేట్లు ప్రయత్నించాలనీ "దక్కన్ క్రానికల్" మేనేజింగ్ పార్టనర్ శ్రీ కె. ఆర్. నంద గోపాల్ నిన్న ఇక్కడ సూచించారు.

మెటీరియల్స్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన వివిధ అధికారులకోసం ఒక శిక్షణ కార్యక్రమం ప్రారంభిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ అండ్ ఆపరేషనల్ రీసెర్చ్ సొసైటి హైదరాబాద్ శాఖ ఆధ్వర్యాన ఈతరగతిని నిర్వహించారు.

పరిశ్రమలకు కావలసిన ముడిసరకులకు పెట్టుబడి రూపంలోనే నిర్వహణా పెట్టుబడి మొత్తంలో 90 శాతం వరకు వినియోగ మౌతున్నదనీ, ఇందులో ఒక శాతం కొన్నవి అవారేపే నాగార్జునసాగర్ లాంటి పెద్ద పాజెక్టుకు పెట్టుబడి సమకూరుతుందనీ శ్రీ నందగోపాల్ అన్నారు

## హాకీ టెస్టుపోటీపై ఆకాశవాణి ప్రత్యక్ష వ్యాఖ్యానం

హైదరాబాద్, అక్టోబర్ 29

ఆసియా, భారతదేశాల హాకీజట్ల మధ్య ఈనెల 31వ తేదీన నగరంలోని లాల్‌బహదూర్ స్టేడియంలో జరిగే అయిదవ టెస్టు పోటీపై ఆకాశవాణి వారు ప్రత్యక్ష వ్యాఖ్యానం ప్రసారంచేస్తారు ఆరోజు మధ్యాహ్నం 3 గంటల 55 నిమిషములనుండి సాయంత్రం 5 గంటల 20 నిముషాల వరకు ఆకాశవాణి హైదరాబాద్- ఏ కేంద్రం నుండి ఈ ప్రత్యక్ష వ్యాఖ్యానం ప్రసారమవుతుంది

అదేరోజున లాల్‌బహదూర్ స్టేడియంలో జరిగే తంతి, తపాలా శాఖ అఖిల భారత వాలీబాల్ తుదిపోటీలపై కూడా ఆకాశవాణి వారు ఇంగ్లీషులో ప్రత్యక్ష వ్యాఖ్యానం ప్రసారం చేస్తారు ఆరోజు సాయంత్రం 6 గంటల 30 నిముషాల నుండి 7 గంటల 45 నిముషాల వరకు ఆకాశవాణి హైదరాబాదు- ఏ కేంద్రం నుండి ఈ ప్రత్యక్ష వ్యాఖ్యానం ప్రసారమవుతుంది.

## పటన్‌చెర్వులో కనెక్టర్ల ఫ్యాక్టరీస్థాపనకు జపాన్ సంస్థతో ఒప్పందం

హైదరాబాద్, అక్టోబర్ 29

కనెక్టర్ల ఉత్పత్తికోసం జపాన్‌లోని టోంకా సుపిన్ కోగ్యో కంపెనీతో హైదరాబాద్ కనెక్టర్స్ కంపెనీ ఒక పాంకతిక ఒప్పందాన్ని కుదుర్చుకున్నది.

జపాన్ కంపెనీ అధ్యక్షుడు ఎం. యు పి ంగ్, హైదరాబాద్ కనెక్టర్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పి రణధీర రెడ్డి ఈఒప్పందంపై ఇటీవల టోక్యోలో సంతకాలు చేశారు

టాంకా-జపాన్ సంయుక్త అధ్వర్యాన ఏర్పాటయ్యే ఇలాంటి కంపెనీలలో ఇదే మొదటిది దీనిలో అన్ని రకాలని 16 లక్షల కనెక్టర్లను ఉత్పత్తి చేస్తారు

ఉత్పత్తి పారంభమైన మూడువత్సరాల తరువాత 24 కోట్ల 'యెన్'ల మేర కనెక్టర్లను హైదరాబాద్ కనెక్టర్స్ కంపెనీ ఎగుమతి చేయాలని ఒప్పందంలో ఉంది.

సెంక్ జిల్లాలోని పటన్‌చెర్వులో ఏర్పాటయ్యే ఈఫ్యాక్టరీ 1976 మార్చి నాటికల్లా వాణిజ్య పరంగా ఉత్పత్తి ప్రారంభించగలదని తాతాస్తున్నారు.

## వేములవాడ బ్రాహ్మణసంఘం

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ అక్టోబర్ 29

వేములవాడ బ్రాహ్మణ సంఘం ఎన్నికలు ఇటీవల ఏకగ్రీవంగా జరిగి తిగువారిని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు, శ్రీ జి. ప్రకాశం ఉపాధ్యక్షులు: శ్రీ పురాణం రామచంద్ర శ్రీ వి.వి. శర్మ కార్యదర్శి: శ్రీ జి.వి.ఆర్ సుధాకర్ రావు సహాయకార్యదర్శి: శ్రీ ఎం. రాజయ్య కోశాధికారి శ్రీ వరుల నరహరిశర్మ కార్యాలయ కార్యదర్శి: శ్రీ జి. వెంకటేశం

కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు కె. శంకర్, టి. రాజశర్మ, యస్. రామలింగం, యం. బ్రహ్మానందం.

మరి 12 మంది సభ్యులను నలహాసంఘ సభ్యులుగా ఎన్నుకొన్నారు

రిటర్నింగ్ ఆఫీసర్‌గా శ్రీ కె.సాంబయ్య వ్యవహరించారు

## జోర్డాన్ రాజు, పాలస్తీనా గెరిల్లాల మధ్య రాజీ

కరాచీ అక్టోబర్ 29 (యు.టి.ఐ)

ఇజ్రాయిల్ ఆక్రమించిన జోర్డాన్ భూభాగంలో స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పాటు చేసే యత్నంలో తాటస్థ్యంగా పాలస్తీనా గెరిల్లాలు త్వరలో ప్రవాస ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నారు.

ప్రవాస ప్రభుత్వం ఏర్పాటుచేసే అధికారాన్ని పాలస్తీనా విమోచన సంస్థకు లభించవచ్చునూ 21అరబ్ రాజ్యాల శిఖరాగ్ర సభ నేడు ముగిసింది

జోర్డాన్‌రాజు హుసేన్, పాలస్తీనా గెరిల్లా నాయకుడు అరాఫత్‌లు తమ విశేష కాలమను విస్మరించి, ఆత్మగౌరవప్రదమైన రీతిలో నేడు అంగీకారానికి వచ్చారు

ఇజ్రేలు అతిక్రమణలూ, పత్రికలూ వెంటనే ఆ ఒప్పందాన్ని బందిచేశాయి.

పాలస్తీనా సమస్యపై వచ్చేనెల ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ చర్చ ప్రారంభం కాకముందే ఆ ప్రవాస ప్రభుత్వం ఏర్పడుతుందా అనేది ఇంకా తెలియలేదు.

## మహేంద్రనాథ్ ఆమనగల్లు సందర్శన

ఆమనగల్లు అక్టోబర్ 29

రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ నిన్న ఆమనగల్లును సందర్శించారు

తిల్వకు రి జానపద సత్యుడు శ్రీ ఎస్ జెపాల్ రెడ్డి ఆమనగల్లుసమితి అధ్యక్షుడు శ్రీ ఎల్ నరహరిరెడ్డి, జిల్లా అధికారులు అనధికారులు ఆయనకు ఘనస్వాగతం చెప్పారు.

మంత్రి హరిజనవాడను సందర్శించి వారి సమస్యలను విచారించారు

ఆ తరువాత ఆయన దేవేత సహకార సంస్థను, సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను, మార్కెట్ సబ్‌యార్డ్ నిర్మాణానికి ఉదేశించిన స్థలాన్ని సందర్శించారు.

## లేబర్ ఫోరమ్ సమావేశం వాయిదా

హైదరాబాద్, అక్టోబర్ 29

ఈనెల 31వ తేదీన జరుగవలసిన లేబర్ ఫోరమ్ సమావేశాన్ని వచ్చే నెల 5వ తేదీకి వాయిదా వేశారు కార్మికుల గూడ తాత్మహల్ కేంద్ర కార్యనిర్వాహకులలో నవంబర్ 5వ తేదీ సాయంత్రం 5.30కి పారిశ్రామిక శాంతి పరిరక్షణ అనే అంశంపై తర్జ జరుగుతుంది.

## విజయవాడలో ప్రశాంత పరిస్థితి

విజయవాడ, అక్టోబర్ 29 (పి.టి.ఐ)

నిన్న ఇక్కడ పట్టపగలు ఐదుగురికి కాల్చివేసిన కారణంగా కాంతిక్షేత్రపరిరక్షణకై పోలీసులు తీవ్రస్థాయిలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంవల్ల విజయవాడలో నేడుపరిస్థితి ప్రశాంతంగాఉన్నది.

దాడి అనే కార్మిక నాయకునితోసహా ఆ ఐదుగురిని హత్యచేసినవారు ఇంకా పరారీలోనే ఉన్నారు.

ఇంతవరకూ ఎవరినీ అరెస్టు చేయలేదని జిలాపోలీస్ సూపరింటెండెంట్ చెప్పారు పట్టణంలో పరిస్థితి పశాంతంగా ఉన్నదని కూడా ఆయన చెప్పారు.

హైదరాబాద్‌నుండి క్రయిమ్ బ్రాంచి అధికారులు నేడుసాయంత్రం వచ్చి దర్యాప్తు ప్రారంభించారు

దాడి, మరి ఇద్దరి మృతదేహాలను నేడు ఉదయం ఊరేగింపుగా తీసుకువెళ్ళి కృష్ణానదిలో ఒడున అంత్యక్రియలు జరిపారు

హరిజన పేటపైన పురస్కరించుకొని పటణంలో దాదాపు దుకాణాలు, హోటళ్ళన్నీ బంద్ చేసారు. సినిమాథియేటర్లలో నేడు మ్యాటినీ రద్దు చేశారు.

## క్రికెట్ రంగంలోనికి పటౌడీ పునఃప్రవేశం

బొంబాయి, అక్టోబర్ 29 (పిటిఐ)

భారతీయ క్రికెట్ బృందాల మాజీ నాయకుడు మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ భారత బృందాల విదేశ పర్యటనలలో పాల్గొనడానికి తాను సిద్ధంగా ఉన్నట్టు తెలిపారని క్రికెట్ కంట్రోల్ బోర్డ్ అధ్యక్షుడు శ్రీ పి ఎమ్ కూంట్రా నేడిక్కడ దువికరించారు

అజిత్ వడేకర్ నిష్క్రమణతోపటౌడీ తిరిగి భారత జట్టు శ్రేణిలో కానున్నట్టు.

## నగరంలో 32 వేల రూపాయల విలువ గంజాయి పట్టివేత

హైదరాబాద్ అక్టోబర్ 29 (పి.టి.ఐ)

సెంట్రల్ ఎక్సైజ్ అధికారులు నిన్న ఇసామియాబజార్ అప్టర్‌గంజ్ ప్రాంతాలలో ఏకకాలంలో దాడి జరిపి 32 వేల రూపాయల విలువగల గంజాయి, పల్లముండు, భంగు స్వాధీనం చేసుకున్నారు అనేక బారాలుగా అధికారులను తప్పించుతూ తిరుగుతున్న ముత్తుస్వరార్థాల జ్యాపారిని కూడా నిన్న అరెస్టుచేశారు.

## కొల్లివలస కొట్లాటలో గాయపడిన మరొక వ్యక్తి మృతి

హైదరాబాద్, అక్టోబర్ 29

శ్రీకాకుళం జిల్లా, పిపలాగిపేలస గ్రామంలో గత శనివారం రెండు మతాల మధ్యజరిగిన ఘర్షణలో మరొకరు మరణించారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇవి:

అధికార వర్గాలకు అందిన సమాచారాన్ని అనుసరించి తగాదా లారి డి. తమ్మయ్య ఒకముఠాకు నాయకుడు ఆయన కేసు నుండి తిరిగి వస్తుండగా సర్పంచ్ పి సింహాచలం నాయకత్వంలో గల మరొక ముఠా దాడిచేసి ఆయనను చంపివేసింది

హతుని మద్దతు దారులున్న గ్రామమైన సబ్బ హెడ్, రంగరాయకులు ఈ సంఘటనపై నివేదికను తయారు చేస్తుండగా ఆయనపై పత్యర్థి ముఠావారు దాడి చేసి చంపి వేశారు ఈ సమాచారం తెలియగానే గ్రామస్థులారి మనసబు మద్దతు దారులు 18 మంది మాజీ సర్పంచ్ యు రామమూర్తి పై ఆత్మన్నలపై దాడిచేసి చంపివేశారు ఈ దాడిలో వారి భార్యలు పిల్లలతో తీవంగా గాయాలు తగిలాయి యు రామమూర్తి కుమారుడు రామారావు ఆస్పత్రిలో చేర్చిన అనంతరం చనిపోయాడు పి ఆత్మన్నల భార్య పి సింహమ్మ ముక్కుపుడక, చెవుల బిర్దులు, రెండు పందల రూపాయల నగదు అపహరించబడినవి

ఈ సంఘటన అనంతరం గ్రామంలో పోలీసు బందోబస్తు పెంచారు; దోషులను అరెస్టు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి

## లారీ డ్రైవర్‌కు జైలుశిక్ష

(ఆంధ్రభూమి విలేకరి)

సూర్యాపేట, అక్టోబరు 29

మునగాల గ్రామ సమీపంలో ఇటీవల ఒక ఆర్ టి సి బస్సును ఎదురుగావస్తున్న లారీఒకటి ఢీకొనగా ఇద్దరుస్కూలుపిల్లలు అక్కడికక్కడే మృతి చెందారు. మరో అరుగురు గాయపడ్డారు దనిపోయినవారిలో ఒకరు ఆర్ టి సి బస్సు డ్రైవర్ పి వెంకటరెడ్డి; మరొకరు బస్సు పయాణికుడు సి హెచ్ రంగయ్య. గాయపడినవారిలో కండక్టర్ కూడా ఉన్నారు

1974 మేలో జరిగిన ఈ ప్రమాదానికి కారకుడైన లారీ డ్రైవర్ వీరంకి రంపతి రావుకు హుజూర్‌నగర్ ఫస్టక్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ శ్రీ వి వి కేశ్వరరావు ఒక సంవత్సరం కఠిన కారాగారశిక్ష విధించారు.

# త్వరలో స్వర్ణ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి

## నిర్మల్ సభలో ముఖ్యమంత్రి వాగ్దానం

ఆదిలాబాద్, అక్టోబర్ 29 (పి. టి ఐ)

స్వర్ణ ప్రాజెక్టు నిర్మాణం త్వరలో పూర్తి కాగలదని నిర్మల్‌లో కాలేజీ భవన నిర్మాణం త్వరలో చేపట్టగలమని ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు నేడు హామీ ఇచ్చారు

నిర్మల్ ఆసుపత్రి భవనాలకు కంటి సాపవోత్సవం జరుపుతూ ముఖ్యమంత్రి పై విధంగా అన్నారు.

ఇతర రాష్ట్రాలకు ఆహార ధాన్యాలు దేరవేయగల స్థితిలోఆంధ్రప్రదేశ్ ఉండగలదని ఆయన ఆశాభావం వ్యక్త పరిచారు

రెవెన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి సభకు అధ్యక్షత వహించారు

మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీ బాపరాములు అతిథులకు స్వాగతం చెప్పారు.

మాయద గ్రామంలో హరిజన కాలనీకి తదుపరి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం జరిపారు

వించోలి

బాంబే డయింగ్

వారి అన్ని బట్టల పైనా 20% తగ్గింపు

దీపావళి కోసం ప్రత్యేకంగా

20%

తగ్గింపు దుప్పట్లు, తువాళ్ళ పైన

20%

తగ్గింపు ఇంటిని అలంకరించే బట్టల పైన

20%

తగ్గింపు చీరలు, డ్రెస్ ప్రింట్ల పైన

20%

తగ్గింపు సూటింగు, షర్టింగుల పైన

20%

తగ్గింపు డెనిమ్స్ పైన

ఇంకా కేంబ్రిక్స్, లాన్స్, పాప్లిన్స్, డ్రిల్స్, కేవ్‌మెంట్, లాంగ్ క్లాత్ పైన కూడా

కొన్నిటి పైన 20% కన్న అధికంగా ధర తగ్గింపు నదుపాయం—

షాప్‌హ్యాక్! త్వరపడండి, మీ దిన్నపుంటే మీకన్ గడువు అయిపోయే ముందే—

ఈ ధర తగ్గింపు నదుపాయం దేశమంతటా—

బాంబే డయింగ్ వారి 250 మల్లాపైన స్టాకిస్టుల దగ్గర ఈ ధర తగ్గింపు వర్తిస్తుంది. మీ దగ్గరలోనున్న బాంబే డయింగ్ దుకాణాలకు బయలు వెళ్ళండి.

త్వరపడండి! సరుకు ఉన్నంతవరకే ఈ అవకాశం!

V.BDM-30 TL

ప్రాంతీయ డిస్ట్రిబ్యూటర్:- జూలూరి వీరేశలింగం కమర్షియల్ కార్పొరేషన్
జూలూరి మన్షన్ జనరల్‌బజార్, సికింద్రాబాద్, ఫోన్: 72888

ప్రత్యేక స్టాకిస్టులు:- అనంతపూర్: లక్ష్మి, సుభాష్‌రోడ్. హైదరాబాద్ పటేలాండ్ అండ్ సన్స్: 786/2 కోఠి బస్‌స్టాండ్ సుల్తాన్‌బజార్. కుందన్స్, హోటల్ ద్వారక బిల్డింగ్స్ లక్డీకాపూల్ మెయిన్-ఎక్సర్‌బాగ్. పారిస్‌సుజ పత్తర్‌గట్టి టిగ్ టాగ్-నాంపల్లి సెవన్‌రోడ్, కరీంనగర్: తిరుమల. మ్యాటర్, జగిత్యాల కొత్తగూడెం శ్రీ లక్ష్మి: సెవన్‌రోడ్, నిజామాబాద్ బిందియా, జనరల్‌రోడ్ సికింద్రాబాద్: మురళీన్, రాష్ట్రపతిరోడ్, తిరుపతి: బ్రదర్స్, 3/4, బారోడ్.

# అణ్వస్త్రరహిత మండలంపై ఇండియా వైఖరి

## దక్షిణాసియాదేశాల మధ్య ముందుగా ఒప్పందం కుదరాలని స్పష్టీకరణ

ఐక్యరాజ్యసమితి అక్టోబర్ 29 (పి.టి.ఐ)

సంబంధిత దేశాలమధ్య ముందుగా ఒప్పందం కుదరకుండా దక్షిణాసియాను అణ్వస్త్రరహిత మండలంగా చేయడానికి జనరల్ అసెంబ్లీ నిర్ణయిస్తే భారతదేశం అంగీకరించబోదని ఐక్యరాజ్యసమితి రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పాకిస్తాన్‌కు సమాధానంగా భారతదేశం స్పష్టీకరించింది.

జెనీవాలోని ఐక్యరాజ్యసమితి కార్యాలయాలలో జరగ రాయబారి, జనరల్ అసెంబ్లీ సమావేశాలలో పాల్గొంటున్న భారత ప్రతినిధివరం సభ్యుడు శ్రీ బి.సి. మిశ్రా పాకిస్తాన్ రాయబారికి సమాధానంగా ఈ స్పష్టీకరణ ఇచ్చారు.

పాకిస్తాన్ శాశ్వత ప్రతినిధి ఐక్యాలీ అహంద్ అంతకు ముందు మాట్లాడుతూ దక్షిణాసియాను అణ్వస్త్ర రహిత మండలంగా చేయడానికి తగు సమయంలో పాకిస్తాన్ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించగలదని ప్రకటించారు. ఈ తీర్మానాన్ని అత్యధిక దేశాలు బలపరచగలవని దానిపై అసెంబ్లీ సమర్థవంతంగా వ్యవహరించగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు

ఈఅంశంపై ముసాయిదా తీర్మానాలను పాకిస్తాన్ "లాబీ"లో సభ్యదేశాలకు పంచుతున్నది కాని భారతదేశంతో ఈ పాంతంలోని ఏ దేశమూ దీనివల్ల సముచితత్వం కలగలేదు. ఈ దేశాలేవీ అహేదించక పోయినా జనరల్ అసెంబ్లీలో ఒక తీర్మానం చేయించి తన దేశ ప్రజలను వంచ్యపి పరచాలని పాకిస్తాన్ యోచిస్తున్నది

శ్రీ మిశ్రా సమాధానంలో దీనిసృష్టికి దిమ్మ భారత దేశం దీనిని అంగీకరించబోదన్నారు ఒప్పందాలు కుదుర్చు కోవడానికి దర్పలు జరపడానికి ఇండియా ఎప్పుడూ సిద్ధమేనని, అతే దర్పలు జరిపి నిర్ణయాలకు రాకముందుగానే నిర్ణయాలు గైకొనడాన్ని భారతదేశం అంగీకరించబోదని ఇది జనరల్ అసెంబ్లీ సాంప్రదాయం కాదని శ్రీ మిశ్రా అన్నారు

పొరుగు దేశాలన్నిటిలోను ఒక్క పాకిస్తాన్‌కు మాత్రమే ఇండియా విషయంలో అనుమానాలు వస్తున్నాయని, దక్షిణాసియాగా పిలవబడే ప్రాంతంలోని ఇతర దేశాలన్నీ కూడా, అణు విజ్ఞానాన్ని శాంతియుత ప్రయోజనాలకే వినియోగించగలమనే భారత ప్రభుత్వపు హామీనుకు అంగీకరించాయని దానినిబట్టి పాకిస్తాన్ ఆందోళన అంతా తమకు ఇతర దేశాలకు సంబంధించినదే కాని ప్రాంతం అంతటికీ సంబంధించినది కాదని శ్రీ మిశ్రా అన్నారు

పాకిస్తాన్ ఇతరులకు బోధిస్తున్నదాన్ని తానెందుకు ఆచరించడం లేదని శ్రీ మిశ్రా ప్రశ్నించారు పాక్షిక అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందంపైన, అణ్వస్త్ర వ్యాప్తి నిరోధ ఒప్పందం పైన పాకిస్తాన్ ఎందుకు సంతకాలుచేయడ లేదని ఆయన అడిగారు.

## కర్ణాటక ఉద్యోగులకు డి.ఎ. హెచ్చింపు

బెంగుళూరు, అక్టోబర్ 29 (పి.టి.ఐ)

కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈనెల ఒకటోతేదీనుండి తగ్గుపరచ్చం పెంచారు

ఉద్యోగులకు 14రూపాయలు మొదలు కాని 64రూపాయలవరకు లాభిస్తుందని ఆర్థికమంత్రి శ్రీ హెచ్.వి. దేవరాజ్ ఇక్కడ ప్రకటించారు.

## హుజూరాబాద్‌లో మానవ హక్కుల దినం

(ఆంధ్రభూమి విలేకరి)

హుజూరాబాద్, అక్టోబర్ 29

"జనసాహితి" రాహిత్య, సాంస్కృతిక సంస్థ హుజూరాబాద్ అధ్యర్థాన మానవ హక్కుల సంరక్షణ దినోత్సవము ఇదివలే జరిగినది

శ్రీ ఎస్. శ్రీనివాస్ పసంగిస్తూ "ఐక్యరాజ్యసమితి సర్వమానవ సంరక్షణకు దారి పురోగతివృద్ధికి ఈ తీర్మానములు అవిర్భవించినవి కాని కొన్ని దేశాల్లో మానవ హక్కులకు వ్యతిరేకంగా పరుత్వాలు పనిచేస్తున్నాయని విమర్శించారు

శ్రీ ఎన్. వెంకటస్వామి "నిపరిచయి తలను అరికట్టు దేయడంద్వారా మన పరుత్వము మానవ హక్కులను కాపాడుతున్నదన్నారు" •

శ్రీ ఎన్. వెంకటేశ్వరు "దేశంలో రాజ్యాంగానికి ఐక్యరాజ్యసమితి నిబంధనలకి వ్యతిరేకంగా అర్థమవుతున్న దర్శనాలు వివరించారు

శ్రీ కె. వెంకయ్య "శాంతి ప్రేమతో కొన్ని అగగాన్నాలు అశాంతిని సృష్టిస్తున్నాయన్నారు"

శ్రీ యాదులు సమ్మయ్య, కళాశ్. బాపురావ్ పర్యవేక్షణ పనిచేశారు

కార్యక్రమ సమ్మయ్య శ్రీ తిరుపతి వ్యక్తిగత సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానించారు

# విప్లవం రావాలని వాజ్‌పేయి అభిభాషణ

వరంగల్, అక్టోబర్ 29 (హి.స.)

వర్తమాన పరిస్థితులలో దేశం ఎదుర్కొంటున్న, అవినీతి అశాంతి అంటే దరలు, దౌర్జన్యాలను ఎదుర్కోటానికి సంపూర్ణ విప్లవం మినహా గత్యంతరం లేదనీ, దేశంలోని వివిధవర్గాలు విప్లవానికి సిద్ధం కావాలనీ జనసంఘ నాయకులు శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పేయి మొన్న ఇక్కడి అన్నారు

పదివేలమందికి పైగా హాజరయిన బహిరంగసభలో శ్రీ వాజ్‌పేయి మాట్లాడుతూ గత 27 సంవత్సరాల నుండీ పరుత్వం అనుసరిస్తున్న అవకతవక విధానాలే ప్రస్తుత సంకటపరిస్థితికి కారణమని ప్రజా శిక్షా లక్ష్యాలలో ఏది ముందర పెట్టాలి అనే దూరదృష్టి లోపించడమే కాకుండా ప్రస్తుత సంకటా లన్నిటికీ ప్రతిపక్షాలే కారణమని ఆరోపించడం వలాని శ్రీమతి ఇందిరా గాంధీకి పరిపాటయిపోయిందనీ అన్నారు. వ్యవసాయ ప్రధానమయిన దేశములో, రైతన్నకు తుదకు ఏమీ లాభం చేకూర్చ హామీ లభించడంలేదనీ, పారిశ్రామికులు, యితర సహకార సంఘాలు పెద్ద రైతులకు కేంద్ర సంస్థలుగా మారాయని ఆయన ఆరోపించారు.

గరీబీ హటావ్ అని నినాదాలిస్తున్న ప్రస్తుత పరుత్వం కనీసం ముందనీది సౌకర్యాలైనా కల్పించలేక పోతోందనీ అదలా ఉండగా పోలీసులు ముసుగు కింద గుతకాల్పారస్థులను పోషిస్తోందనీ ఆయన విమర్శించారు స్మగ్లర్లను గురించి ప్రస్తావిస్తూ స్మగ్లింగ్ కార్యాలయాలు మంత్రుల అధికారుల పోషణ కింద దాదాపు పోటీ ఆర్థిక వ్యవస్థను నెలకొల్పాయనీ ప్రస్తుతం స్మగ్లర్లపై తలపెట్టిన ఉద్యమం కొన్ని సంవత్సరాలపాటు జరిగితేనే ఆర్థికవ్యవస్థ ద్రవ్యోల్బణం నుండి రక్షింప బడగలదని ఆయన అన్నారు.

బిహార్‌లో ఉద్యమం గురించి మాట్లాడుతూ గఫూర్ పరుత్వం జరిపే, అవినీతి, అక్రమాలకు వ్యతిరేకంగా శ్రీ జయప్రకాశ్ నడిపే ఉద్యమం పెటుబడిదారుల ఉద్యమమని ప్రధాని విమర్శిస్తున్నారనీ అయితే శ్రీమతి గాంధీ కాంగ్రెసు అధ్యక్షురాలుగా ఉన్నప్పుడు, కేరళలోని పరుత్వాన్నికి వ్యతిరేకంగా జరిపిన ఉద్యమాన్ని గురించి మరచి పోరాదని ఆయన హెచ్చరించారు

శ్రీ వాజ్‌పేయి మొన్న ఉదయం విమానంలో ఢిల్లీ నుండి హైదరాబాద్ వచ్చారు హైదరాబాద్ నుండి వరంగల్ వరకు గల మార్గంలో దారిపొడుగునా వందలాది జనసంఘ కార్యకర్తలు 'శ్రీ వాజ్‌పేయి జిందాబాద్' నినాదాలతో ఆయనకు స్వాగతం పలికారు ఇంతకుముందు రాత్రి జనసంఘ కమిటీ ఆధ్వర్యంలో ప్రసంగించిన 'పరాజయం సావనీరును శ్రీ వాజ్‌పేయి ఆవిష్కరించారు.

## రెండుసార్లు ప్రమాణం చేసిన మంత్రి

బెంగుళూరు, అక్టోబర్ 29 (పి.టి.ఐ)

కొత్తగా నియమించబడిన కర్ణాటక సమాచారమంత్రి శ్రీ ఆర్. గుండూరావు చేత గవర్నర్ శ్రీ సుఖాడియా నిన్న అధికార రహస్యాలను దాచగలనని ప్రమాణాన్ని రెండుసార్లు చేయించారు

అయనచేత మంత్రిపదవీ కార్యక్రమం స్వీకార ప్రమాణం చేయించడానికి ముందే పొరపాటును సరిదిద్దుకోవడానికి గవర్నర్ శ్రీ గుండూరావుచేత తన గదిలో మరోసారి అధికార రహస్యాలు దాచగలనని ప్రమాణం చేయించి, రాజ్యాంగ నిబంధనలు పూర్తిచేసారు.

## పాతబస్తీలో దసరా ఉత్సవం

హైదరాబాదు అక్టోబర్ 29

హైదరాబాదు పాతబస్తీలోని ఎనిమిది స్వచ్ఛందసంస్థలు లోటస్ అలీ షాలిమార్ కమ్యూనిటీహాలులో సామూహిక దసరా సమావేశాన్ని జరుపుకొన్నది.

భారత నవయువకసమాజం అధ్యక్షుడు శ్రీ ఉడగుపూరి అంజయ్య ఈ సమావేశానికి అధ్యక్షతవహించారు.

శ్రీ ఎమ్ కె.ఎన్. శాస్త్రి పురపాలక సంఘం మాజీసభ్యులు శ్రీనివాస రావు, దబీర్‌పురా యువజన సంఘాధ్యక్షుడు శ్రీ ఎమ్ సత్యనారాయణగుప్త, వివేక్ యువజన సంఘాధ్యక్షుడు శ్రీ పటాల కాంతయ్య, అమర్ దండ్‌గాంధీ ప్రభృతులు ఉపన్యసించారు

నవయువక సమాజం ప్రధానకార్యదర్శి శ్రీ దాంబాల పోచయ్యతదితరులు కందకృషికు పాల్గొనారు.

## నిర్మల్ గ్రంథాలయాన్ని మెరుగుపరచాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

నిర్మల్ అక్టోబర్ 29

నిర్మల్ తహసీల్ కార్యాలయాన్ని కాకా గ్రంథాలయాన్ని మెరుగుపరిచాలని పటఇపోరాటం సీపీఐద్వారా పాలన సరళం చేయాలని పౌరసరఫరాల ద్వారా నిత్యావసరవస్తువులు సరఫరా చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు నిర్మల్‌శాఖ ముఖ్యమంత్రి శ్రీ జంగం వెంగళరావును అభ్యర్థించినది

ముఖ్యమంత్రి ఇటీవల నిర్మల్ పర్యటన పుడు శ్రీ పి. రాజేశ్వరరెడ్డి ప్రభృతులతో కూడిన పరిషత్తు ప్రతినిధివర్గమొకటి ఆయనను కలిసి ఈ మేరకు ఒక మెమొరాండాన్ని అందజేసినది

నిర్మల్ కళాశాల భవనాన్ని నిసరిపజేయాలని, జూనియర్ కళాశాలలో కామర్స్ విభాగాన్ని ఏర్పాటుచేయాలని, విద్యార్థుల కర్చీ స్కాలర్‌షిప్ నిబంధనలను తెలియజేయాలని కూడా మెమొరాండంలో కోరారు

ముఖ్యమంత్రి తదితరులు రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు కె.వి. కేశవులు, పి. నర్సారెడ్డి, కాట్రం శ్రీరామమూర్తి కూడా ఉన్నారు.

## పెద్ద రైతులకు కేంద్రమంత్రి హెచ్చరిక

అమరావతి, అక్టోబర్ 29 (పి.టి.ఐ)

పెదకూరపాడు మార్కెట్ యార్డుపారసులు తమవద్దగల ధాన్యం విల్వలను నిలువచేసి అంతరంగిక తదితరదం కింద బాగా పై నర్మతీసుకొనడానికి ప్రభుత్వం సంకోచిస్తోందని కేంద్ర వ్యవసాయశాఖామంత్రి జగజీవన్ రామ్ నిన్న హెచ్చరించారు

ఇక్కడ డి.కె.కళాశాలలో పీటరభూమిలో గలదార్యాపూర్‌లో జరిగిన ఒకర్యాలీలో పసంగిస్తూ జగజీవన్‌రామ్ ఇటీవల కురిసిన వరాలు దేశపు వివిధ ప్రాంతాలలో లరిస్థితిని మెరుగుపరచాయని తెలిపారు ప్రస్తుత ఆహార కొరతలను అధిగమించడానికి ప్రతిఅంగుళం భూమిని వినియోగంలోకి తేవాలని ఆయన రైతులను కోరారు

కొండాపురం దార్యాపూర్ మున్సిపల్ కౌన్సిలు పిదర్యదర్శి సేవా సంఘం శ్రీ జగజీవన్ రామ్‌కు పౌరసన్మానపత్రాన్ని సమర్పించింది ఢిల్లీలోని జగజీవన్ విద్యాభవనానికి దార్యాపూర్ తహసీల్ విద్యార్థులు 10500 రూపాయల విరాళాన్ని అందజేశారు.

OSMANIA MATRIC
B. A., B. Com.,
Dec. '74.

The last date for payment of exemption and examination fees in respect of the above examinations has since been extended upto 4-11-1974

Candidates intending to take any of the above examinations, privately through us, are advised to join us on or before 2-11-1974 at the latest

People's Tutorial College
Gunfoundry Road, Hyderabad.
Ph. No. 34936.




## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

### సైకిల్ స్టాండ్ వేలం ప్రకటన

1 హైదరాబాద్ జిల్లా విద్యాధికారి కార్యాలయం లో సైకిల్ స్టాండ్ వేలం 31.10.74 తేదీ సాయంత్రం 4.00 గంటలకు హైదరాబాద్ సిటీ జిల్లా విద్యాధికారి కార్యాలయ ఆవరణలో వేలం జరుపబడును లీజు గడువు 1.11.74 నుండి 31.10.75 వరకు వుండును.

2 అరవాశి గల పాటదారు రు: 100/- డిపాజిట్ 30.10.74 తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు యీ కార్యాలయంలో చెల్లించి రసీదుపొంద వేలంలో పాల్గొన వలెను

3 సైకిల్‌స్టాండ్ ఎత్తుగల పాటదారు పేర వేలం కాగిత వేయబడును మిగిలిన పాటదార్లకు వేలంఅయిన వెంటనే డిపాజిట్ తిరిగి యివ్వ వేయబడును.

4 పాటదార్లు తన స్వంత కాగిత పైన సైకిల్ వుంచుటకు కార్యాలయ షెడ్ కట్టకోవలెను

5. ఇతర వివరాలు: దిగువ సంతకంచేసిన వారి నుండి పొందవచ్చును.

(ఎస్. వి. రంగనాథన్)
జనరల్ జిల్లా విద్యాధికారి
హైదరాబాద్ సిటీ

## జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

దక్షిణ ప్రాంతము

హైదరాబాద్

సవిడబ్బాది రేట్లలో హైదరాబాద్, నిజాం రాజాబాద్ జంటనగరాలలో మహారు20 000 ద అరుగుల పిశాల్యతోవున్న బసవాజ మరియు దాసోర్ పిర్కు పాపకు మహారు ఒక ఎకరం కొరకు కావలెను. రిప్యూటీ డైరక్టర్ జనరల్ జియోలాజికల్ సర్వేఆఫ్ ఇండియా సదరన్, రీజన్ ముకరంజాహి రోడ్ హైదరాబాద్ 500001 ఆంధ్రప్రదేశ్ కు పదిచండ.

davp 606(612)74

## కల్వకుర్తి తాలూకా డిస్ట్రిక్ట్ మున్సిఫ్ వారి కోర్టులో

ఓ.యస్. నం., 28/1974

పటిషనర్-శ్రీ మహమ్మద్ అబ్దుల్ అజీజ్ సుల్తాన్ తండ్రి యల్ యల్ బి డిస్ట్రిక్టు మున్సిఫ్ కల్వకుర్తి రెడ్డికొండ పల్లయ్య వగైరా. వారి, బదాలు

యెంసాని దాయన్ వగైరా. పతి వారి దాయన్ నిం 228 దాన్యాల గ్రామము గురించిన వెంబరున పతివారికి దావా నోటీసుల యెన్నిపర్యాయములు ప.పి.చినను దిసికోనక దున ఈ దావాను గురించి అక్షేపణలు ఉన్నవెడల తారీకు 5 నవంబరు 1974 ఉదయం 10 గంటలకు పై కోర్టువారి యెదట హాజరు అయి తెలుపుకొనేది లేని యెడల దావాను పీ పరోక్షమందు తీర్మానించబడునని యిందు మూలముగా తెలుపుకొనేది

రామయ్య గుప్త
వారి తరపున అడ్వకేట్
కల్వకుర్తి తాలూకా
జిల్లా మహబూబ్‌నగర్

(R-5506 & 6563)

INDIANOIL

1. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (మార్కెటింగ్ డివిజన్) హైదరాబాద్ బంజారాహిల్స్‌లో (సైట్) రిటేల్ లిబిడ్ లేదా డీలర్ నియామకమును పతిపాదన గలదు

2 అర్హత: దిగువ యోగ్యతలగల దరఖాస్తుదారులనుండి ఎంపికచేయబడును,

(1) షెడ్యూల్ తరగతులు/జాతులకు చెందినవారు మాత్రమే.
(2) నిరుద్యోగులు
(3) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారు
(4) దిగువ శిల్పిన ప్రకారం దరఖాస్తులు తీసుకొనే అంతకు తేదీకి అభ్యర్థుల వయస్సు 35 సంవత్సరాల లోపు వుండాలి
(5) హైస్కూల్ పరీక్ష లేదా సమాన మైన పరీక్షలో ఉత్తీర్ణత.

3. దరఖాస్తులు తెలుగులోనైన ఇంగ్లీషు రెండవ పేజీలో పూరించిన వివరం ప్రకారం అర్హతగురించిన పూర్తి సమాచారం ప్రత్యేకంగా పేర్కొనవలెను. తుదిదర్యంలో అసంపూర్తి దరఖాస్తులు విరాకరించబడును. దరఖాస్తులన్నీ దిగువ అడ్రసుకు పంపవలెను.

ది డిస్ట్రిక్ట్ మేనేజర్
ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్
(మార్కెటింగ్ డివిజన్)
126, సరోజినీదేవిరోడ్
సికింద్రాబాద్-3.

పూర్తిచేసిన దరఖాసులన్నీ పైన పేర్కొన్న అడ్రసుకు 29-11-74 కు అందజేయబడును. యీతేదీ తర్వాత వచ్చే దరఖాస్తులన్నీ విరాకరించబడును.

పరిస్థితుల ప్రాబల్యం— పెరిగే ధరలకు జవాబు

అమర్ సిగరెట్




గోల్కొండ సిగరెట్ ఉత్పత్తిదారుల ప్రత్యేక తయారీ
హైద్రాబాద్ దక్కన్ సిగరెట్ ఫ్యాక్టరీ హైద్రాబాద్

Prayio India/AC/174 (T)

# కిసింజర్‌తో ఆర్థిక, ఆహార సమస్యలపై సుబ్రహ్మణ్యం చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 29 (పి.టి.ఐ)

అర్థికమంత్రి పి. సుబ్రహ్మణ్యంతో అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ నేడు ఇదయం 8.5 నిముషాలపాటు చర్చలు జరిపారు. భారత ఆర్థిక పరిస్థితి, ప్రపంచవ్యాప్తంగా కలిగిన ఇంధన శక్తి కొరత, ఆహార సమస్యలను వీరు సమీక్షించారని తెలుస్తున్నది.

ఈ సమావేశానంతరం పత్రికలవారితో మాట్లాడుతూ తమ చర్చలు చాలా ఉపయోగకరంగా సామరస్యంగా నడిచాయని ఆయన అన్నారు.

నేటి సమావేశంలో అమెరికా ఆర్థిక సహాయాన్ని గురించి చర్చించలేదని భారత అధికారి వార్తాకథనాలకు తమ ప్రభుత్వం సహాయపడగలదని డాక్టర్ కిసింజర్ పునరుద్ఘాటించారని తెలుస్తున్నది.

కిసింజర్‌తో సుబ్రహ్మణ్యం జరిపిన చర్చలలో భారత ఆర్థిక పరిస్థితేకాక వ్యవసాయ పారిశ్రామిక పరిస్థితి, దిగుమతి చెల్లింపు సమస్యల చర్చకు వచ్చాయి.

త్వరలో జరుగబోయే పరస్పర ఆహార మహాసభ దానిలో చర్చించవలసిన అంశాలను కిసింజర్‌తో సుబ్రహ్మణ్యం వివరించారు.

దీర్ఘకాల పాతిపదికపై ప్రపంచ ఆహార సమస్యను పరిష్కరించడానికి పనులు కేటాయింపుతోపాటు వ్యవసాయ సమస్యల పరిష్కారానికి వ్యవసాయ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని రసాయనిక ఎరువులు క్రిమి సంహారకాలను సరసమైన ధరలకు లభించవలయాలని సుబ్రహ్మణ్యం సూచించారు.

ప్రపంచ ఆహార మహాసభను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను డాక్టర్ కిసింజర్ ఈ సందర్భంలో స్వాగతించారు. సుబ్రహ్మణ్యం చేసిన వివిధ సూచనలను ఆయన శ్రద్ధగా ఆకళించుకున్నారు.

ఈ చర్చలలో కిసింజర్ వెంట ఢిల్లీలోని అమెరికా రాయబారి మొయినిహాన్, భారత దేశం పక్షాన అమెరికాలోని భారత రాయబారి కౌల్, ఆర్థికశాఖ కార్యదర్శి సంయుక్త కార్యదర్శులు ఎం. జి. కౌల్, జి. ఎస్. బెహాల్ పాల్గొన్నారు.

## జోర్డాన్ రాజు, పాలెస్తినా నాయకుల మధ్య ఒప్పందం

రబాత్ అక్టోబర్ 29 (రాయిటర్)

పాలెస్తినా సమస్యకు ఎవరు ప్రాతినిధ్యం వహిస్తారనే విషయంలో పాలెస్తినా గెరిలా నాయకులకూ జోర్డాన్ రాజు హుస్సేన్‌కు మధ్య ఒక రాజీకుదిరినట్టు అరబ్ శిఖరాగ్ర సభ వర్గాలవారు చెప్పారు.

పాలెస్తినా విముక్తి సంస్థ పాలెస్తినా ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తుందని గుర్తించడానికి, ఇజ్రాయెల్ ఖాళీచేసిన తర్వాత జోర్డాన్ తన వశ్చిమ తీరంపై పాలెస్తినా అధికారాన్ని పరిగణించడానికి జోర్డాన్ రాజు హుస్సేన్ అంగీకరించినట్టు శిఖరాగ్ర సభ వర్గాలవారు చెప్పారు.

వచ్చేనెల జెనీవా శాంతిసభలో జోర్డాన్ పేరిట పాల్గొనే ప్రతినిధివర్గంలో తమ్మడిగా పాల్గొనడానికి పాలెస్తినా నాయకులు అంగీకరించారు.

## నవంబర్ 16న ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు

హైదరాబాద్ అక్టోబర్ 29 (పి.టి.ఐ)

లాల్‌బహదూర్ స్టేడియంలో వెస్టిండీస్ దక్షిణ మండలంమధ్య జరిగే క్రికెట్ ఆట చూడడానికి ఇంటర్నగరాలలోని ప్రభుత్వోద్యోగులకు అవకాశం కల్పిస్తూ హైదరాబాద్, సికింద్రాబాద్‌లలోని రాష్ట్రప్రభుత్వ కార్యాలయాలకు నవంబర్ 9వతేదీ రెండవ శనివారానికి బదులు నవంబర్ 16వ తేదీ శనివారం పనిదినంగా ప్రకటించారు.

## ఉన్నతస్థాయి తెలుగు శిక్షణ తరగతులు

హైదరాబాదు, అక్టోబర్ 29

ఇదివరలో పాఠశాల విద్యాలయ ప్రాథమిక తెలుగు శిక్షణ తరగతులు తెలుగువారికి నిర్వహించారు. ఆ శిక్షణ తరగతులకు అనుబంధంగా ఉన్నతస్థాయి తెలుగు శిక్షణ తరగతులు, మూడవకాసు నుంచి, తెలుగు రాని వారికి బోధన నవంబరు 4వ తేదీ నుంచి ప్రారంభం కాగలవు.

ఈ శిక్షణ తరగతుల్లో శిక్షణ ఇవ్వబోతున్నవారు శ్రీ పోతుకూచి సాంబశివరావు డెక్కన్ పాఠశాల విద్యాలయ, న్యూబోయిగూడ సికింద్రాబాదు—శిక్షణనిచ్చుటానికుగాని శ్రీ విశ్వనాథ్, కార్యదర్శి వి.ఎం.సి.ఎ హైదరాబాదు శిక్షణనిచ్చుటకుగాని నిర్వహించాలని నిర్ణయించారు.

# బొగ్గువాయువు జెనరేటర్ల ఉత్పత్తికి మాలవీయ సూచన

న్యూఢిల్లీ అక్టోబర్ 29 (పి.టి.ఐ)

ఇంధనం కోసం తమరుమీద ఆధారపడుతున్న చిన్న మధ్యతరహా పరిశ్రమలలో వాడుకునేటి "లము" బొగ్గు వాయువు జెనరేటర్లను తక్కువ ధరకే నిర్మించాలని పెట్రోలియం రసాయనాల శాఖ మంత్రి శ్రీ కె.డి. మాలవీయ నేడు ఇక్కడ పార్లమెంటు సభ్యులకు తెలిపారు. ఇంధన పొదుపుకు కూడా చిన్నవాటిని నిర్మించాలని గట్టిగా కోరారు శ్రీ మాలవీయ.

ఇక్కడ పార్టీలకు కూడా చిన్నవాటిని నిర్మించాలని గట్టిగా వాదించారు.

బొగ్గు వాయువు అనేది నీటి ఆవిరిని బొగ్గుతో కలపగా ఏర్పడిన ఒక వాయువు. పదార్థం దీన్ని ఉత్పత్తిచేసే చిన్న జనరేటర్లను నిర్మించినట్లయితే తమరు వాడకం తగ్గుతుంది అని "పోర్టబుల్ గ్యాస్ జెనరేటర్" అనే ఈ అంశంపై జరిగిన సెమినార్‌లో పాల్గొంటున్న 260 మంది ఇంజనీరులుద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ మాలవీయ అన్నారు.

భారత దేశంలో బొగ్గు చాలా పొదుపుగా ఉత్పత్తి అవుతుంది. అంటూ మాలవీయ బొగ్గును గ్యాసుగా లేదా ద్రవంగా మార్చే కార్యక్రమాలను ఏర్పాటు చేయడం తన్ని చిన్నతరహా బొగ్గువాయువు పొదుపు సరిగ్గా సేకర్మాగారాల స్థాపన చాలా మేలని అన్నారు.

గ్రామీణులు తమ తమ ఇళ్లలో ఇంధనాలుగా ఉపయోగిస్తున్న తమరు ఇప్పుడు అందుబాటులోలేని పరిస్థితిలో ఉండి విరివిగా తగ్గుతుందనే నమ్మకం తనకు లేదని శ్రీ మాలవీయ అన్నారు. పీపాకు ఆరువేల రూపాయలకు మించిన ధర మనం భరించలేమని అన్నారు.

తమరు గ్యాసులను తయారుచేయడం సాధ్యమేకాని రేపు ఎప్పుడో దొరికే తమరు కంటే ఇప్పుడు అందుబాటులోఉన్న బొగ్గును వాయువుగా మార్చడం ఎక్కువ ఉపయోగకరం అని ఆయన అన్నారు.

## రహీమ్ పురాలో దసరా సమ్మేళనం

హైదరాబాద్, అక్టోబర్ 29

హైదరాబాద్‌లోని శ్రీ సోమవంశ సహస్రార్జున క్షత్రియ పంచాయతీ సమితి ఆధ్వర్యాన ఇదివరకు అక్కడ రహీమ్ పురాలో దసరా సమ్మేళనం జరిగినది.

శ్రీ డి. పెంటూపాజీ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ధర్మపాల్ నాగర్, ఆర్. ఈశ్వరరావు, ఎం. కంఠేర్ హెచ్. వసంతరావు, ఎం. నివాస్, వి. సుధేందర్, వి. రామస్వామి ఇదివరకలు ప్రసంగించారు. శ్రీ ధర్మదేవ్ చౌహాన్ వందనసమర్పణ చేశారు.

## జయప్రకాశ్ ఉద్యమానికి వ్యతిరేకంగా వచ్చే నెల పెద్ద ఎత్తున ప్రదర్శనలు

బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ నిర్ణయం

పాట్నా, అక్టోబర్ 29 (పి.టి.ఐ)

జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వంలోని ఉద్యమానికి వ్యతిరేకంగా బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ వచ్చే నెల 5వ తేదీన రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రదర్శనలను నిర్వహించనున్నది.

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, క్యాబినెట్ మంత్రులు సమావేశంలో నిన్న ఈ నిర్ణయం గైకొన్నారు.

ఏ.ఐ.సి.సి అధ్యక్షుడు శ్రీ దేవ్‌కాంత్ బరువా కేంద్ర రైల్వేశాఖ మంత్రి శ్రీ ఎల్.ఎన్. మిశ్రా కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

మూడు గంటలపాటు జరిగిన సమావేశానంతరం శ్రీ మిశ్రా సమావేశంలో గైకొన్న నిర్ణయాలను పత్రికలవారికి వివరిస్తూ, అక్టోబర్ 5వ తేదీన జయప్రకాశ్ నారాయణ్ పిలుపునిచ్చిన ఆందోళనను ఎదుర్కొనడానికి ప్రదర్శనలు నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు.

ప్రస్తుతం కొనసాగుతున్న ఉద్యమం పరిస్థితి అదుపుతప్పి శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే ఎటువంటి పరిణామాలకైనా తమ పార్టీ సిద్ధంగా ఉన్నదని ఈ సమావేశంలో తెలియజెప్పడానికి కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేయవలసిన సందర్భాలను నిర్ణయించాలని శ్రీ బరువా సూచించినట్టు చెప్పారు.

కాంగ్రెస్‌వాదులు అక్కడక్కడ ఉంటే ప్రజాస్వామ్యానికి ముప్పు కలిగించే ఎటువంటి పరిణామాలకైనా తగ్గకుండా కూడా శ్రీ బరువా ఈ సమావేశంలో చెప్పారు.

ఒక ఎనిమిదేళ్ల పిల్లవాడు నిన్న కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బరువాను విమానాశ్రయం నుండి నిగరానికి తీసుకు వస్తున్న కారులో ఒక దాని క్రిందపడి మరణించాడు.

కారులో రాత్రి తుందిరంగా నిలబెట్టడాలు పర్యటన నివ్వడానికి నడిచిన కాంగ్రెస్ సంపర్కజనసమితి యువకులు ఈ ప్రమాదం సంభవించిన సంగం దగ్గర గుమిగూడి ఆ తరువాత శవాన్ని ఊరేగించారు.

ఈ ప్రమాద సంఘటనతో కోపోద్రిక్తులైన గుంపు కారువాడు, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. పిల్లవాడి శవాన్ని కదలి వెళ్ళడానికి నిరాకరించడంతో పోలీసులు వీరిని చెదరగొట్టడానికి లాఠీ చార్జీ చేశారు.

ఉలాతీచార్జీలో కొందరు యువకులకు స్వల్పంగా గాయాలు తగిలినట్లు తెలుస్తున్నది. పోలీసులు ఈ సంఘటనలో ఆరుగురిని అరెస్టు చేశారు.

ఇదియిలా ఉండగా, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బరువా వయతిస్తున్న కారు పిల్లవాడి మీదినుండి దూసుకు పోతుండగా కళ్ళారా చూశానని కాంగ్రెస్ సంపర్క సమితి కన్వీనర్ శ్రీ జగన్నాథ్ సింగ్ చెప్పిన ఉదంతం పై దర్యాప్తు జరుపుతున్నట్టు పోలీసులు చెప్పారు.

ఐడిఎల్ కెమికల్స్ లిమిటెడ్
(పూర్వపు ఇండియన్ డెటోనేటర్స్ లిమిటెడ్)
రిజిష్టర్డ్ ఆఫీసు
కూకట్‌పల్లి పోస్టుబాక్స్ నెం. 1 జనతానగర్ (బి.హెచ్.ఇ.ఎల్)
హైదరాబాద్-500018. (ఆ.ప్ర.)

కంపెనీ పదమూడవ వార్షిక సర్వసభ్య సమావేశం 9.11.1974 శనివారం ఉదయం 11.30 గంటలకు కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయం కూకట్‌పల్లి, హైదరాబాద్-500018 అం పలో జరుపబడునని ఇందుమూలమున సభ్యులకు తెల్పడమైనది.

కంపెనీ సభ్యుల రిజిస్టర్ మరియు షేరుమార్పు పుస్తకాలు 30.10.74 నుండి 9.11.74 వరకు (రెండు రోజులు కలపుకొని) మూసివుంటాయి.

హైదరాబాద్
20.10.74

బోర్డు అనుమతిన వి. జి. కె. బాలాచారి,
కంపెనీ సెక్రటరీ

ప్రపంచము యొక్క ప్రప్రథమ డెటర్జెంట్ ఉతికే బార్
సూపర్ 777
హెచ్చు తెల్లదనము, తక్కువ ఖర్చులో




సూపర్ 777 తళుకు ప్రపంచములో సమస్కారమైనది!
ఇది క్రొత్త పాత్రులా. దీనికి ఎక్కువ బట్టలను ఎక్కువ తెల్లగా, ఎక్కువ శుభ్రముగా ఉతికే సామర్థ్యము ఉన్నది—కనిన వీళ్ళలో కూడ! దీని ధర మామూలు బార్ సబ్బుల కంటె తక్కువ కూడ!
ఒక క్రొత్త రకపు ఉతికే బార్‌ను వాడడము ప్రారంభించండి
సూపర్ 777 డెటర్జెంట్ ఉతికే బార్!

ప్రకటన

తాం. దాయజగూడ నెం: 18-9-218లో ఉన్న (1) జి. పద్మనాభగౌడు, తండ్రి రామలింగయ్య, (2) జి. వెంకటాచార్ గౌడ్ తండ్రి పాపిరెడ్డి గార్లకు ఇసామియా బజార్‌లో మున్సిపల్ నెంబర్లు 4-7-598 నుండి 4-7-645వరకు వున్న ఇంటిని నాకయిచ్చిన (1) చిక్కుడు సత్యయ్య తండ్రి రామయ్య (2) చిక్కుడు నరసింహ తండ్రి, సత్యయ్యగార్లకు అమ్మి ఇవ్వవలసియున్నారు ఈ ఆస్తిపై గ్రేట్ వెస్టర్న్‌లో మరియు 876 రుపాయల గడువు తీరిపోయి వున్న యాండ్లు, హామీలు: తూర్పు మున్సిపల్ సందు దక్షిణం మున్సిపల్ సందు, పశ్చిమం మున్సిపల్ సందు ఉత్తరం ఏ. రాజేశం. తదితరుల ఇండ్లు వున్నవి నాకయిచ్చిన దిగువన పేర్కొంటున్న ఆస్తికి ఎవరికైన ఏ విధమైన హక్కు, అక్షేపణ అభ్యంతరం వున్నయెడల ఆధారాలు పత్రరూపములో తేదీ నుండి పక్షం రోజులలోపు తన వద్దవున్నట్టి పత్రాలతోనన్ని సంప్రదించకపోతే, లేదా యెడల అభ్యంతరం పూర్తి లేనుకొనబడును తదుపరి ఏ విధమైన ఆక్షేపణలు అంగీకరించబడవు

ప్రతిపాది వి.కళేశ్వర్లు
అడ్వొకేట్
4-7-785, ఇసామియాబజార్
హైదరాబాద్-ఫోన్: 57066
(ఆర్-5516)

## రేపు సర్దార్ పటేల్ జయంత్యుత్సవం

హైదరాబాద్, అక్టోబర్ 29 (పి.టి.ఐ)

ఈ నెల 31వ తేదీన రామకోటిలోని టింక్ హాల్‌లో సర్దార్ పటేల్ జయంత్యుత్సవం జరుగుతుంది.

సర్దార్ పటేల్ స్మారక సమితి నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలకు రాష్ట్ర మంత్రి శ్రీ జెంగం నెంగపరావు పౌరోత్సవం చేస్తారని ఈ సమితి కన్వీనర్ శ్రీ కె. సీతయ్యగుప్త తెలియజేశారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు శ్రీ వి. వెంకటనారాయణ సభకు అధ్యక్షత వహిస్తారు.

ఎక్కువ ధరా?
సునిత్ లో లేదు!
ఆలస్యం కాకముందే త్వరపడండి
50 శాతం వరకు తగ్గింపు
పెర్కేల్, బెల్‌బాటమ్ లెంగ్తు రు 50/-
సునిత్
పి.టి.ఎస్.టి. భవనం, అబిడ్స్ రోడ్, హైదరాబాద్, ఫోన్: 48659

ప్రకటన

అధిక దిగుబడినిచ్చు గోధుమ రకముల (UP 310; UP 301; UP 215; సోనాలికా మరియు RR 21) విత్తనముల కొరకు, మరియుఇతర పంటలయొక్క విత్తనముల కొరకు

M/s. విష్ణు సీడ్స్ సప్లైయింగ్ కంపెనీ,
(వర్టిలైజర్స్, ఇన్‌సెక్టిసైడ్స్ మరియు విత్తనముల డీలర్లు)
H. No. 7-1-81/1, అమీర్ పేట్, హైదరాబాద్-16
వారిని సంప్రదించండి
ఫోన్: ఆఫీసు: 39105
గోదాము: 36575
(R-6362)

ప్రత్తి నుండి అధిక దిగుబడి పొందుటకు
జోలోన్ 35% ఐ.సి.
క్రిమిసంహారిణి ఉపయోగించండి.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయశాఖ వారిచే గుర్తింపబడినది.
ఉత్పత్తిదారులు:
మైసూరు ఇన్‌సెక్టిసైడ్స్ కంపెనీ (ఆంధ్ర)
పి. బి. నెం. 546, గాంధీనగర్
విజయవాడ-520001
పి. బి. నెం. 243, హైదరాబాద్-500001
నూనెపల్లి, నంద్యాల.
MICO
REGD.
CHARI

ఆకాశవాణి
గురువారం
31-10-1974

### హైదరాబాద్-ఎ

కార్యక్రమము 1

ఉ. 6.00 సుప్రభాతం 6.02 సంగీతధ్వని, కార్యక్రమ వివరణ 6.10 భక్తి రంజని 6.40 మా కవుతాలు 6.45 హిందీ పాటలు 7.05 జాతీయ సమ్మేళనం 7.15 సంస్కృత పాఠము 7.30 లలిత సంగీతం 7.40 హిందీయ జానపదం 7.45 దేశం వైద్యనాథ భాగవతార్ 8.20 అన్నవరపు భాగవతులు: నాదస్వరం 9.00 సంస్కృతములో వార్తలు 9.10 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కార్యక్రమము 2

ఉ. 11.45 పాతమిక పాఠశాలంతకు 12.05 వి. లక్ష్మి 12.20 హిందీపాఠం 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 వి. ఆసీమ 1.25 పా.పంచ 1.30 గానలక్ష్మి 1.59 వాతావరణ సూచన, 2.10 ప్రసార సమాప్తి

కార్యక్రమము 3

సా. 5.30 వి. లక్ష్మి 5.05 పాంతీయ వార్తలు 5.15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్, కడప మాత్రం) 5.25 జాతీయ ప్రకటనలు 5.30 గానసీమలు 5.55 మాలా ముంతి 7.15 ఇదా వాకిలి 7.40 పిల్లల సమాచారం 7.45 వి. ఆసీమ 8.00 మహావీరుని దివ్యబోధ 8.15 లలితగీతం 8.30 కథలు 8.35 ప్రసంగం 8.45 జానపద గేయాలు 9.15 వి. లక్ష్మి 9.30 సంస్కృతవార్తలు 10.00 రేడియో సంగీత సమ్మేళనం వేడుమారి కృష్ణమూర్తిగారి తం 11.00 రేడియో సంగీత సమ్మేళనం వి. ఆర్. మహాలింగం. వేణువు 12.00 ప్రసార సమాప్తి

### హైదరాబాద్-బి

కార్యక్రమము 1

ఉ. 6.30 సుప్రభాతం, సంగీత ధ్వని, కార్యక్రమ వివరణ 6.40 ఈశ్వర అల్లా తేరోనామ్ యువలతి 7.05 లలిత సంగీతం 7.20 పసంగం 7.30 పిల్లగానే 7.50 యూనివర్సిటీ తెల్గూ కేలియే 8.10 వి. ఆసీమ 9.00 ఆవిడ్ లతీఫ్ సితార్ 9.30 ప్రసార సమాప్తి.

కార్యక్రమము 2

ఉ. 1.45 శాస్త్రీయ సంగీతం 2.00 పిల్లగానే 2.20 పిల్లగానే 2.30 ఉత్తర, పాతమిక పాఠశాలంతకు (ఉర్దూ) 2.50 సుగం సంగీత్ 3.02 ప్రసార సమాప్తి

కార్యక్రమము 3

సా. యువవాణి 6.30 వి. తండ్రిక 6.45 వి. ఆసీమ 6.40 ఆప్కీ పసంద్ 7.05 ఎన్. వి. అమర్‌నాథ్ తబా 7.20 పలిపుడు 7.50 వాతావరణ 8.05 దాక్షిణాత్య గీత్ 8.25 భాగ నివేద్య 8.50 సుగం సంగీత్ 9.00 ఆవిడ్ లతీఫ్: సితార్ 9.30 నెరంగ్ (ఉర్దూలో కార్యక్రమం) 10.30 ప్రసార సమాప్తి.

## నగరంలో వచ్చేనెలనుండి యువజనోత్సవాలు

హైదరాబాద్ అక్టోబర్ 29

వచ్చేనెల మొదటి వారంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యాన యువజనోత్సవాలు ప్రారంభమవుతాయి.

ఈ ఉత్సవాలను ఆనవరి నెలాఖరువరకు నిర్వహిస్తారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల విద్యార్థులు ఇదివరకు సమావేశమై ఈ నిర్ణయం గైకొన్నారు.

వీటి నిర్వహణకు ఈ క్రిందివారు కార్యవర్గంగా ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు.

సంఘాధ్యక్షులు: వనిత విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీమతి ఎస్. రాగో, సంఘ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎమ్. వసంతరావు అర్ట్స్ కళాశాల రీడర్ శ్రీ శ్రీరామ శర్మ అగర్వాల్ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ అంబాదాస్‌రావు.

కన్వీనర్: ఎమ్. ఎ. జాఫర్‌జైగ్, సంయుక్త కన్వీనర్లు: పల్లవి, తహసీనా హాష్మి, అధ్యక్షులు: కల్పన, వి. రామేశ్వర్ సింగ్ జాఠూర్ ఉపాధ్యక్షులు: మధుమితా సేన్‌గుప్త, సయ్యద్ హుస్సేన్, సురేష్ దండ్‌గుప్త, ప్రధాన కార్యదర్శి: నిలాసి దండసింగ్, సంయుక్త కార్యదర్శులు: లతాషా, దండ్ర మోహన్ రెడ్డి, రాజేంద్రప్రసాద్ దాయమ్, అర్గనైజింగ్ కార్యదర్శులు: అగస్ నిరాన్‌శర్మ, వి. శ్రీధర్‌రాజ్ కె. రాజేశ్వర్‌రావు, సాంస్కృతిక కార్యదర్శులు: డి. ఎస్. కరోల్ గియంజాలి, మహేశ్వర్ రెడ్డి, లాకి పేమ్ కుమార్, సాహిత్యకార్యదర్శులు: రూపా పత్రి బాలకిషన్‌లోయా, విజయకుమార్ వీరితోపాటు మరో 81 మందిని కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు.

నమ్మకమున చేయూత
• సర్వకాలం మీకు సాయం
కలగటానికి సుదర్శన్ చిట్స్ (ఇండియా) లిమిటెడ్ వారి చేయూతను నిండు నమ్మకంతో పొందండి.
• ఆదాచేసే అలవాటును అలవరచు కొనండి.
• సుదర్శన్‌లో ఒక చీటీ మీకు ఆదాచేసేందుకు ... వడ్డీగడించేందుకు
• ఆకర్షణీయమైన ప్రతిఫలాలు పొందేందుకు ... తోడ్పడుతుంది.
సుదర్శన్ — ఐశ్వర్యానికి చీటీ
సుదర్శన్ చిట్స్ (ఇండియా) లిమిటెడ్
(సుదర్శన్ ట్రేడింగ్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఉపసంస్థ)
రిజిస్టర్డు ఆఫీసు: కాలికట్ - 673011.
సెంట్రల్ ఆఫీసు: 16/1, వైట్స్ రోడ్డు, మద్రాసు 600 014.
ARIES.SC.106 TM

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors of the Deccan Chronicle Press, 34, Sarojini Devi Road, Secunderabad. Managing Editor and Publisher: K. R. Nandagopal, L.M.E.E., Editor: Gora Sastry